నమస్తే తెలంగాణ
జగిత్యాల
3 | కరీంనగర్, శుక్రవారం 26 ఏప్రిల్ 2024 | JAGTIAL





# అల్ఫోర్స్ విజయఢంకా

విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 25: ఐఐటీ జేఈఈ (మెయిన్స్)–2024 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు విజయఢంకా మోగించారు. రాష్ట్ర స్థాయిల్లో వివిధ క్యాటగిరీల్లో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఎం హర్షిత్ 252వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, ఏ వర్ధన్ రావు 444, పీ మనోహర్ 466, జీ శ్రీహాస్ 503, బీ భరద్వాజ్ నాయక్ 781, పీ చందన 1213, సత్యాఅమూల్య 1301, సుభోదౌదరి 1367, కే శ్రీనిధి 1562, ఎండీ షఫిక్ 1603, మిత్ర 1612, సీహెచ్ అనూహ్య 1632, ఏ శివవరుణ్ 1719, ఎన్ ప్రణయ్ 1721, పీ రాహుల్ 1751, ఎం ప్రరిణీత్ రెడ్డి 1912, జే ఉమామైత్ర 1953, ఎల్ అరుణ్ కుమార్ 2353, సీహెచ్ సిద్ధార్థ 2444, పీ రాఘవీరారెడ్డి 2510, కే విశాల్ రెడ్డి 2557, కే రోహన్ ప్రీత్ 2643, జే హర్షవర్ధన్ 2908, జీ లాహరి 2965వ ర్యాంకులు సాధించారు. దీంతో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాన్స్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. వెయ్యిలోపు ఐదు ర్యాంకులు, 5వేల లోపు 34 ర్యాంకులు సాధించారని, అలాగే 461 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.



# ట్రినిటీ జయకేతనం

విద్యార్థులను అభినందిస్తున్న దాసరి ప్రశాంత్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 25 : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ట్రినిటీ ఐఐటీ, నీట్ అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారని విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. జేఈఈ మెయిన్స్ సెషన్ 2 ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ చూపారని, జాతీయ స్థాయిలో ఉత్తమమైన పర్సంటైల్‌తోపాటు ర్యాంకులు సాధించారని చెప్పారు. జే హానికర్ అత్యుత్తమ ర్యాంకు 48, డీ గణేశ్ రావు 485, ఎం చిత్రాంజలి 532, ఏ రఘుపతి 789, ఎల్ జస్వంత్ 910, సీహెచ్ శివ 1397, ఎస్ సుమంత్ 1473, బి వర్ణిత రాణి 1626, ఆర్ నిఖిల్ 2279, ఎం ధనుంజయ్ 2464, సీచ్ ఆశిష్ నాయక్ 3113, ఏ గంగాధర్ 3280, పీ శ్రీజ 4663, జె కీర్తి 4633, డీ దేవేందర్ 4836, ఎల్ చంద్రపతి 4883, ఎం హిమబిందు 5210, బీ అక్షిత్ గౌడ్ 5310, బీ సందీప్ 5685, బీ వంశీ కృష్ణ నాయక్ 5964, శ్రీతేజ 6262 ర్యాంకులను సాధించారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఆధ్యాపక బృందాన్ని అభినందించారు.




# శ్రీచైతన్య సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న రమేశ్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 25 : జేఈఈ మెయిన్స్ – 2024 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారని, కరీంనగర్ కీర్తిని ఇనుమడింపజేశారని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే అడ్వాన్స్డ్ పరీక్షలో కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీలో సీట్లు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. చెందిన పింగిలి వెన్నెల 27, రాపోలు శ్రీవాణి 601, మణిదీప్ రెడ్డి 952, ఓ రిశ్విక 986, కే రోహిత్ 1399, బీ హారిక 4359, ఈ సూర్యకాంత్ 10832, మాధవి జ్యోతిర్మయ 11592, పీ హాసిని 14317, కే శ్రీనిత్ 25121, ఎం శ్రీవిద్య 25539, పీ వర్షిణి 33892, ఆలిండియా ర్యాంకులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. 60 శాతం మంది విద్యార్థులు అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించి శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించిందన్నారు. ఇక్కడ శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, మోహన్ రావు, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మంచి ర్యాంకు సాధిస్తా**



లెక్చరర్ల సహకారం, సరైన షెడ్యూల్‌తోనే నాకీ ర్యాంకు వచ్చింది. రమేశ్ రెడ్డి సార్‌తో పాటు డీన్ సార్, లెక్చరర్లు ఎప్పటికప్పుడు మార్కుల విషయంలో మమ్మల్ని ప్రోత్సహించారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షలో మంచి ర్యాంకు సాధిస్తా. మంచి ఐఐటీ కాలేజీలో సీట్ సాధిస్తా.

– పింగిలి వెన్నెల, 27వ ర్యాంకు



# ఎస్వీజేసీ విజయదుందుభి

విద్యార్థులను అభినందిస్తున్న అతిథులు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 25 : కరీంనగర్ జిల్లాకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల (ఎస్వీజేసీ) విద్యార్థులు గురువారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. అందులో బీ రాహుల్ 91.6, జీ సాత్విక్ 90.8, షేక్ షాహిద్ 79.4, ఈ రమ 74.1, బీ అభిలాష్ 72.2 పర్సంటైల్‌తో విజయకేతనం ఎగురవేశారు. కళాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఆస్ట్రేలియన్ ప్రొఫెసర్ విక్టర్ లారెన్స్ గ్రిఫ్ని, హైకోర్టు లాయర్ కావేటి శ్రీనివాస్ విద్యార్థులను, వారి తలిదండ్రులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తేజస్ ప్రభంజనం

కరస్పాండెంట్‌తో కలిసి విజయ సంకేతం చూపుతున్న తేజస్ విద్యార్థులు

కొత్తపల్లి, ఏప్రిల్ 25 : ఇంటర్ ఫలితాల్లో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించి మరోసారి సత్తా చాటారని కరస్పాండెంట్ సీహెచ్ సతీశ్‌రావు పేర్కొన్నారు. రేకుర్తిలోని కళాశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో కనకట్ల మారుతి, మొర్రె రాజేశ్ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి ప్రతిభను చాటారు అలాగే అదే విభాగంలో ముక్కెర దేవేందర్ 465, ముడిగొండ మల్లికార్జున్ 464, అరుకొండ సంజయ్ 461, మంగళారపు సాయి ప్రణయ్ 460, ఆర్ తరుణ్ 438 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మంథెన సన్నీ 440 మార్కులకు గాను 435 మార్కులు, గుగులోతు రాజశేఖర్ 431 మార్కులు సాధించారు. సీఈసీలో ముక్కెర మనోజ్‌కుమార్ 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించాడు. అలాగే సెకండియర్ ఎంపీసీలో తాపళ్ల గణేశ్ 983, ఉత్కం హరీశ్ 981 మార్కులు, సీఈసీలో కలువ అభిషేక్ 902 మార్కులు సాధించి ప్రతిభను కనబరిచారు.

# నామినేషన్ల పర్వానికి తెర

- కరీంనగర్ స్థానానికి 54 మంది అభ్యర్థులు.. 94 సెట్లు దాఖలు
- పెద్దపల్లి స్థానానికి 63 మంది అభ్యర్థులు.. 109 సెట్లు దాఖలు

కరీంనగర్/పెద్దపల్లి, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ/పెద్దపల్లి: పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల అంకానికి తెరపడింది. ఈ నెల 18న మొదలైన స్వీకరణ ప్రక్రియ, గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. చివరి రోజు జాతరలా సాగింది. ఈ ఒక్కరోజే ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్ స్థానానికి 27 మంది 32 సెట్లు దాఖలు చేయగా, పెద్దపల్లి స్థానానికి 22 మంది 54 సెట్లు దాఖలు చేశారు. మొత్తంగా వారం రోజుల్లో కరీంనగర్ స్థానానికి 54 మంది 94 సెట్లు దాఖలు చేయగా, పెద్దపల్లి స్థానానికి 63 మంది 109 సెట్లు వేసినట్లు అధికారులు తెలిపారు. కాగా నేడు నామినేషన్ పత్రాలను పరిశీలించనున్నారు. 29 వరకు ఉప సంహరణకు గడువు ఇచ్చారు. అయితే దళిత బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థిగా మాతంగి హన్మయ్య మధ్యాహ్నం 3.01గంటలకు, స్వతంత్ర అభ్యర్థిగా దాసరి శ్రీకాంత్ 3.02 గంటలకు పెద్దపల్లి స్థానానికి గాను నామినేషన్ వేసేందుకు కలెక్టరేట్‌కు రాగా, అప్పటికే సమయం దాటిపోవడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు.

# దొంగల మాటలు నమ్మొద్దు

కాంగ్రెస్ హామీలు నమ్మి మరోసారి మోసపోవద్దు

తెలంగాణ గొంతుక వినోదన్నను కరీంనగర్ ఎంపీగా గెలిపించాలి

- రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను అటకెక్కిస్తివి
- తులబంగారమంటివి, ఇనుప ముక్క కూడా ఇయ్యకపోతివి
- రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్లు కాదు, నీ భార్యా, పిల్లలపై చెయ్
- ఐదేళ్లలో బండి ఐదు కొత్తలూ తేలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజం
- కోనరావుపేటలో రోడ్‌షో




మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, పక్కన కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్, చల్మెడ లక్ష్మీనర్సింహారావు, తదితరులు

నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తేలిపోయింది. కరెంటు కోతలతో రైతులు ఆగమైపోతున్నరు. సాగునీరందక పంటలు ఎండిపోతున్నయి. రైతుల గురించి ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడుతున్నడు. రైతుల పక్షాన బాధ్యత తీసుకునే వారు కరువైన్రు. వచ్చే ఆగస్టులోగా రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్లు పెట్టడం కాదు, దమ్ము ధైర్యం ఉంటే భార్య పిల్లలపై ఒట్టు వేసి చెప్పాలి.

– బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఇది చేస్తాం.. అది చేస్తాం అని నమ్మించిన్రు. కానీ ఏదీ చేయలే. రేవంత్ రెడ్డి వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తమన్నవ్. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానన్నవ్. అన్నింటికీ ఎగనామం పెడితివి. ఆడబిడ్డ పెండ్లి చేసుకుంటే కల్యాణలక్ష్మి కింద తులం బంగారం అని చెప్పి ఇనుప ముక్క కూడా ఇప్పటివరకు ఇవ్వకపోతివి. ప్రజలందరికీ నేనొక్కటే చెబుతున్నా. ఇలాంటి దొంగల మాటలు నమ్మొద్దు. మరోసారి మోసపోవద్దు. ప్రజలారా ఇప్పటికైనా మేల్కోవాలి. తెలంగాణ గొంతుకైన బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించుకోవాలి. వచ్చేనెల 10న సిరిసిల్లలో కేసీఆర్ రోడ్‌షోకు కార్యకర్తల పెద్ద సంఖ్యలో తరలిరావాలి.

– ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ)/కోనరావుపేట, ఏప్రిల్ 25: మాయమాటలు చెప్పి, దేవుని పేరు చెప్పి ఓట్లు అడిగేవారిపై జాగ్రత్తగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే మోసగాళ్ల చేతిలో మోసపోయారని, మరోసారి మోసపోతే మనది మనమే మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. తెలంగాణ గొంతుక బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్ ఎంపీగా గెలిపించాలని కోరారు. మే 13న కారు గుర్తుకు ఓటేసి ఢిల్లీలో తెలంగాణం వినిపించేలా చూడాలని కోరారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన ముస్తాబాద్, గంభీరావుపేట, తంగళ్లపల్లి క్లస్టర్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గురువారం రాత్రి కోనరావుపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన రోడ్ షోకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలనే ఆశతో అరచేతిలో వైకుంఠం చూపించిందని విమర్శించారు. ఇంట్లో ఉండే అత్తకోడళ్లకు ₹2500, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, రెండు లక్షల రుణమాఫీ, పెన్షన్ ₹4వేలు ఇలా 420 హామీలు ఇచ్చి వాటిని తుంగలో కలిపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు, వ్యవసాయానికి ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ వచ్చినంక కరెంటు లేదు, రైతుబంధు లేదు, దళిత బంధు ఇవ్వలేదని దుయ్యబట్టారు. పచ్చని మాగాణితో కళకళలాడుతున్న తెలంగాణను నీళ్లియ్యక నెర్రెలు బారి ఎండబెట్టారని వివరించారు. కేసీఆర్ ఇచ్చిన రైతుబంధును ఇవ్వనోడు రుణమాఫీ ఎలా చేస్తాడని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల పరిస్థితి ఇప్పుడు పాలిచ్చే బర్రెను అమ్ముకుని దున్నపోతును కొనుక్కున్నట్లు అయిందన్నారు. ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి రూపాయి కొత్తలు కూడా తేలేదని విమర్శించారు. ఏమున్నా టీవీలో కనబడడం తప్ప ఇప్పటివరకు ఒక్కసారి కోనరావుపేటకు రాలేదన్నారు. దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం తప్ప చేసింది ఏమీలేదని వివరించారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతున్నదని, ఇప్పటికే ఎందరో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు నర్సయ్య, రామ్మోహన్‌రావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినోద్‌కుమార్



కోనరావుపేటలో రోడ్‌షోకు తరలివచ్చిన ప్రజలు

## బండి నయా పైసా తేలేదు

బండి సంజయ్ ధర్మం, ధర్మం అనడం తప్ప ఒక ఎంపీగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించలేదు. కరీంనగర్ అభివృద్ధికి నయా పైసా తేలేదు. ఎనుకటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పాలు గుడ్డు, కూలీలకు కల్పించే ఉపాధి పనిని కూడా ఆయన చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఏం చేస్తారని కొన్ని పార్టీల నాయకులు మాట్లాడుతున్నరు. వారికి నేనొక్కటే చెబుతున్నా. ఆనాడూ తెలంగాణ ఉద్యమ టైంలో ఐదుగురు ఎంపీలం దేశంలోని 32 రాజకీయ పార్టీలను ఏకం చేసి తెలంగాణ తెచ్చుకున్నం. కేసీఆర్ నాయకత్వంలో స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, రైలు కోసం కొట్లాడి తెచ్చినం. ఇవన్నీ బీఆర్ఎస్ ఎంపీలతోనే సాధ్యమైనయి. ఇగ బీజేపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిచి కనీసం తెలంగాణ బిడ్డల కోసం నవోదయ పాఠశాల కూడా తేలేదు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కోనరావుపేటలోని మల్కపేట రిజర్వాయర్‌తో పాటు నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు జీవనదిగా మారేలా లిఫ్ట్ పనులు చేపట్టినం. రోడ్లు, బ్రిడ్జిల కోసం ₹50కోట్లు కేటాయించాం. ఇవన్నీ బీఆర్ఎస్‌తోనే సాధ్యమైనయి రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలి.

– బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి

# కాంగ్రెస్ అంటేనే ఝూటా పార్టీ

- ఆరు గ్యారెంటీలకు ఎగనామం పెట్టింది
- బీఆర్ఎస్ పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 25: 'కాంగ్రెస్ అంటే బడా ఝూటా పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి, అసత్య ప్రచారం చేసింది. ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మోసం చేసి అబద్ధాల పునాదులపై గద్దెనెక్కింది. మళ్లీ నమ్మితే మోసపోతరు. జాగ్రత్తగా ఉండాలి' అని ప్రజలకు పెద్దపల్లి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మాటిచ్చి మోసం చేశారని మండిపడ్డారు. ఓట్ల కోసం వచ్చే ఆ పార్టీ నేతలను నిలదీయాలని సూచించారు. గురువారం ఆయన ధర్మపురి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఓదెల, కాల్వశ్రీరాంపూర్‌లో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మాట్లాడారు. రైతుబంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు? రూ.2లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదో? రేవంత్ సర్కారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటరు దేవుళ్లు కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టబోతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత తొలి తెలంగాణ సీఎం కేసీఆర్‌దేనని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ నియోజకవర్గ ప్రాంత రైతులకు రెండు పంటలకు సాగునీరందించినట్లు చెప్పారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీరందక పంటలు ఎండిపోయాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన చెందారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ నూనేటి సంపత్, కూనారం సహకార సంఘం చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, నాయకులు గొడుగు రాజకొమురయ్య, వెంకట్‌రెడ్డి, శిలారపు మల్లయ్య, నిదానపురం దేవయ్య, నూనేటి కుమార్, మాదాసి రాంచంద్రం, రానవేన మానస పాల్గొన్నారు.

**నాకు వ్యాపారాలు లేవు.. ప్రజా సేవే నా లక్ష్యం**

నేను ఈ పార్లమెంట్ నియోజకవర్గంలోనే పుట్టి పెరిగిన. 26 ఏండ్లు సింగరేణిలో కార్మికుడిగా పనిచేసిన. నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. ప్రజా సేవే నా లక్ష్యం. మీ కష్టసుఖాలు తెలిసిన మనిషిగా మీ మధ్యనే ఉన్న. అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన. ఇప్పుడు ఈ ఎన్నికల్లో నాకు అవకాశమివ్వండి. అభివృద్ధి చేసి చూపిస్త.

– గొల్లపల్లిలో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్


